

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పెద్ద చెరుకూరు స్థానిక ప్రజలతో ఆత్మీయ సమావేశమైన రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** నియోజకవర్గంలోని పెద్ద చెరుకూరు స్థానిక ప్రజలతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆయన సోదరులు కోటంరెడ్డి గిరిదర్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించా రు. స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయం సేవకరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రభుత్వం పెంచిన పెన్షన్‌తో ఒకటో తేది అందరికి అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలందరూ మన మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందని తెలిపారు. పోలవరం కోసం అంతర్జాతీయ అమరావతి కోసం చంద్రబాబు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని ప్రజలకు తెలిపారు.

## రాజకీయాలతో సంబంధం లేకుండా సేవ చేయడమే మా లక్ష్యం



**కోవూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** రాజకీయాలతో , ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని వీపీఆర్ ఫౌండేషన్ అధినేత, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని కైలాస భూమిలో మంగళవారం జరిగిన పలు అభివృద్ధి , శంకుస్థాపన కార్యక్రమాల్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృదిక్ధ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించి చేపట్టవలసిన అభివృద్ధి పనులను గుర్తించేందుకు ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశల మేకు గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. అభివృద్ధి , సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఇటు రాష్ట్రంలోనూ, అటు కేంద్రంలోనూ ఎన్డీఏ సంకీర్తన ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో కేంద్రం నుంచి ఎక్కువ శాతం నిధులు వస్తాయని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కైలాస భూమిని ఇంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కమిటీని అభినందిస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి, వివాదరహితంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చామే తప్ప అడ్డగోలు సంపాదన కోసం తాము రాలేదన్నారు. ఇప్పటికే తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలుగా తీయని మురుగు కాలువలు సైతం తీయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గాన్ని క్యాన్సర్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వీపీఆర్ ఫౌండేషన్ సహకారంతో రోజ్ బస్సు ఏర్పాటు చేసి అందులో వేలాది రూపాయలు ఖర్చు పెట్టే పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఉన్న వివిధ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఇటీవల జిల్లాకు వచ్చిన పర్యాటక శాఖ మంత్రి కె. దుర్గేష్‌ను కూడా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలోని వంద రోజుల్లో అనేక అభివృద్ధికి పునాదులు కూడా పడ్డాయన్నారు. కోవూరును క్లీన్ కోవూరుగా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న నాయకులు గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేందుకు వారు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అంతుకుముందు ఊరి పొలిమేర నుంచి వేమిరెడ్డి దంపతులను పూలవర్షంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ నిర్మలానంద బాబా, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ కోవూరు సర్పంచ్ వై. విజయ, ఎంపీపీ టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,ఎపార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, బల రవి, ఎం. సుధాకర్,నాగేశ్వరరావు, , వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్,శ్యామ్ సుందర్‌రెడ్డి,పొబ్బారెడ్డి మల్లికార్జున్‌రెడ జెట్టి మదన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, విజయసాయిరెడ్డి, జమీర్, మసూద్,వై. వెంకటరమణమ్మ, హరి,,వెంకటేశ్వం జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు రాఘవేంద్రరావు, సుబ్బారావు, చక్రవర్తి, తదితరులు ఉన్నారు. కైలాస భూమి నిర్వాహక కమిటీ సభ్యులు జి. అశోక్‌కుమార్, డి. సురేష్‌రెడ్డి, జి. చక్రవర్తి, ఓ. హరి, ఎస్‌కే బాబు, మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భవనాలు ధ్వసం చేసి అక్రమణలు



**రాపూరు, అక్టోబరు1ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో కోందరు వ్యక్తులు ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పడగోట్టి అక్రమణలు చేస్తున్నప్పటికి రెవెన్యూ అధికారులు కాని పంచాయితీ అధికారులు కాని పట్టించుకోవడం లేదని స్థానికలు వాపోతున్నారు. కాలనీలో ఎప్పటి నుండో వున్న ప్రభుత్వ భవనాలు కోందరు ధ్వసం చేసి అక్రమణలు చేస్తువుంటే ఎన్ని పర్యాయాలు అధికారులకు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ,పంచాయితీ ఉన్నతాదికారులు స్పందిచి విలువైన ప్రభుత్వ భవనాలకు,ప్రభుత్వ స్థలలాకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## మెట్టప్రాంత అభివృద్ధికి సహకారం అందించాలి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** జిల్లాలోనే అత్యంత వెనుకబడిన మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసి కోరారు. కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ దృష్టికి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ , ఎన్‌ఆర్‌ఇజిఎస్, హార్టీకల్చర్ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది కొరత , గతంలో ఈప్రాంతం వెనుకుబాటు గురించి వివరించారు. శాఖాపరమైన అధికారులను నియమించాలని కోరారు. ఈప్రాంత అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వాలని కోరారు.

## నేరాల పట్ల అప్రమత్తత : చట్టాల పట్ల అవగాహన అవసరం



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 1, ప్రభాతవార్త** సమాజంలో జరిగే వివిధ రకాల నేరాలపై అప్రమత్తతతో పాటు చట్టాల పట్ల అవగాహన చిన్న నాటి నుండి అలవర్చుకోవాలని నవ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ భాష సూచించారు. స్థానిక నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బివిఎస్ బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అయన మాట్లాడుతూ సైబర్ నేరాలతో పాటు మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు లోన్ అప్స్ ద్వారా జరిగే పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదానికి గురైనప్పుడు కానీ, నా సమస్య ఏర్పడినప్పుడు కానీ ప్రభుత్వం నిర్దేశించిన టోల్ ఫ్రీ నెంబర్లకు వెంటనే ఫోన్ చేస్తే తగిన సహకారం భద్రత లభిస్తుందని తెలిపారు. అలాగే ట్రాఫిక్ నిబంధనల పట్ల చిన్ననాటి నుండే అవగాహన పెంచుకోవాలని ద్వారా బాధ్యతలు గల వ్యక్తులుగా సమాజంలో రాణించగలమని పేర్కొన్నారు.

## సైన్స్ ఫలాలు సామాన్యులకు సైతం అందాలి



**నెల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త -వైద్యం** శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న సైన్స్ ఫలాలు సామాన్యులకు చేరువ కావాల్సిన అవసరం ఎంతైన ఉందని జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు డాక్టర్ రఫీ అన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో నగర, మంల స్థాయి చెకుముకి టాలెంట్ సైన్స్ పోటీలు మంగళవారం స్థానిక హరనాథపురంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. ఇందుకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం డాక్టర్ రఫీ మాట్లాడుతూ సైన్స్ ఫలాలు సామాన్యులకు అందడమంటే గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక దిగుబడి నిచ్చే వంగడాలు రైతులకు తక్కువ ధరకు అందించాల్సి ఉందన్నారు. అలాగే విద్య, వైద్యరంగాల్లో వచ్చిన సాంకేతిక నైపుణ్యాలను ప్రభుత్వ పాఠశాలలో చదివే బిడ్డలకు అందించాల్సి ఉందన్నారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజం కోసం జేవీటీ డిమాండ్ చేస్తుందన్నారు. అందరికి ఆరోగ్యం హక్కుగా అందాలన్నారు. అందుకోసం జేవీవీ కార్యకర్తలు ప్రజలను చైతన్యం వేయాలన్నారు. అందులో భాగంగా ఇటీవల పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో మార్కుల పరంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఒక గ్రూపుగా గుర్తించి ఇలా అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నగరంలో వివిధ పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అలాగే 33 మండలాల్లో మండల స్థాయిలో ఒకే రఫా టెస్టు జరిగిందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తాడన్నారు. టాలెంట్ టెస్టు అనంతరం నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జేవీ నాయకులు డాక్టర్ దయాకర్, డాక్టర్ శ్రీనునాయక్, ప్రధానోపాధ్యాయుడు విజయప్రకాష్, విజయ కుమార్, డాక్టర్ లహరి, కృష్ణారావు, మాదాల రాము, కృష్ణ, మోహన్‌రెడ్డి, విద్యావరణ్, నెహేమియా తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబర్1ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి మంగళవారం సాయంత్రానికి 6200క్యూసెక్కుల వంతునవరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో 53.467 టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎన్‌ఎఫ్‌సి కెనాల్‌కు 540క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు 1000క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 10వేల క్యూసెక్కులు వంతున నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 96.929 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ఇష్టారాజ్యంగా బదిలీలు చేస్తే మేము చూస్తూ ఊరుకోవాలా

**ఆనం అరుణమ్మ ఫైర్**

**వాడి వేడిగా జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మీడియా సమావేశం**

**మాకు తెలియకుండానే మా అనుమతి లేకుండానే బదిలీల ప్రక్రియ జరిగింది**

**రాజకీయ జోక్యం పై తీవ్ర స్థాయిలో అరుణమ్మ విమర్శలు**

**జడ్పి సిఈవో, డిప్యూటీ సిఈవో వ్యవహార తీరుపై ఫైర్**

**దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసాం**

**దీనిపై కోర్టుకు వెళ్తామని హెచ్చరిక**

**జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ**



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలోని చైర్ పర్సన్ చాంబర్‌లో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఆగస్టు 17వ తేది నా బదిల కోసం రాష్ట్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని అందుకు సంబందించి నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన బదిలీలలో గత సిఈవో కన్నమ నాయుడు, గత డిప్యూటీ సిఈవో బి. చిరంజీవి బదిలీలలో భాగంగా ఎంపిడివోల బదిలీలను తమ దృష్టిలో ఉంచి నోట్ ఫైల్ పై అప్రూవల్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. పరిపాలన అధికారులు సీనియర్ నాయకులు, జూనియర్ సహాయకులు మిగతా సిబ్బంది యొక్క నోట్ ఫైల్ తమ వద్దకు అప్రూవల్‌కు పెట్టలేదని ఆ విషయం అడగగా ఫైల్ పంపిస్తామని చెప్పి పంపకుండా పరిపాలన అధికారులు సీనియర్ నాయకులు బదిలీలు సిఈవో, డిప్యూటీ సిఈవో కొత్తగా నియమింపబడి వారిని కూడా వారి వ్యక్తిగత అవసరాలను బదిలీల జీవో తర్వాత పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను కూడా ఆ బదిలీలో చేర్చడం జరిగిందని చైర్ పర్సన్ తెలియజేశారు. ఈ విషయం అడిగినందుకు గాను బదిలీల నోట్ ఫైల్ అధ్యక్షులుకి పెట్టకుండా వారే బదిలీలు చేసి అధ్యక్షులు సంతకం లేకుండా నోట్ ఫైల్‌ను బదిలీల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఆదేశించారు. ప్రతి ఒక్క నోట్ ఫైల్ పై జడ్పీ చైర్ పర్సన్ సంతకం తప్పనిసరిగా ఉండాలని లేకుంటే ఆ నోట్ ఫైల్ చెల్లుబాటు కాదని అరుణమ్మ తెలిపారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ గౌరవాన్ని భంగం కలిగించిన వారి చర్యలను ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ని, పంచాయితీరాజ్ కమిషనర్, పంచాయితీరాజ్ శాఖ వారి దృష్టికి లేఖలు ద్వారా తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరైతే అధికారులు ఈ అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదిలీలను రద్దు చేయవల్సిందిగా కోరారు. యధావిధిగా జడ్పి చైర్ పర్సన్‌కి, రాజ్యాంగ బద్ధంగా సంప్రదించిన అధికారులను యధావిధిగా కొనసాగించాలని జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో మర్రిపాడు జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కొండాపురం జడ్పిటిసి వెంకట్రావు, ఆత్మకూరు జడ్పిటిసి ప్రసన్న, గూడూరు జడ్పిటిసి యామిని, పెళ్లకూరు జడ్పిటిసి ప్రిస్కిల్లా, తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల పాలనపై ఓర్వలేక విమర్శలు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త** వంద రోజుల పాలనపై ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విమర్శలు చేశారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే మామంచితనాన్ని ,మాసహనాన్ని చేతగాని తనంగా తీసుకుంటున్నాడని ఆయనపై న విచారణలు వేస్తే అప్పుడు తెలుస్తుందని హెచ్చరించారు. పనులు మంజూరు అయిన వెంటనే కాంట్రాక్టర్ల వద్ద కోట్ల రూపాయాలు కమీషన్లు తీసుకున్నారని ఆమె విమర్శలు చేశారు.కొన్ని పత్రికలలో కావాలని మాపైన లేనిపోని అసత్యవార్తలు వ్రాయించాడని ఆమె పేర్కొన్నారు. వవ్వేరులో గ్రావిల్ దోచేసేంది మాపక్కన తిరిగే నాయకుడే అని విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆయన పక్కనే వుండి దోపిడి జరుగుతున్నప్పుడు ఏమి చేశారని ఎద్దెవ చేశారు. మా పాలనలో ఎక్కడ అవినీతి లేదు. ప్రజలు ఎవ్వరు భయపడడం లేదని ప్రశాంతంగా ఉన్నారని ఆమె పేర్కున్నారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు బిజెపి,టిడిపి, జనసేన కలవడంతో కేంద్రం నుండి కూడా మంచిగా నిధులు వస్తాయని తెలిపారు. వంద రోజుల పాలనపై ప్రజలలో ఎంతో నమ్మకం ఏర్పడిందని అన్నారు. గ్రామసభలు విజయవంతం అయ్యాయని తెలిపారు. డిప్యూటి సిఎం ఈ గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలు ప్రతి నెల జరిగే విధంగా చేస్తున్నారని అన్నారు. మంత్రి లోకేష్‌బాబు పక్కనే అధికారులను పెట్టుకొని ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు. నాయకులు గ్రామాలలో ఐకమత్యంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య,బత్తల హరికృష్ణా,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,ఏటూరు శివరామకృష్ణారెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లారైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,వింజం రామానాయుడు,దొడ్ల కోదండరామిరెడ్డి, దశరద్‌కుమార్,వల్లూరు శ్రీనివాసులు,వవ్వేరు నాయకులు మురళీచౌదరి, జొన్నలగడ్డ శివయ్య, కౌన్సిలర్లు పఠాన్ నస్రీన్, రహమత్, గుబ్బా సురేష్, ఉసురుపాటి ప్రసాద్, సిఐ శ్రీనివాసులురెడ్డి,ఎస్ఐ సంతోష్‌రెడ్డి,పలువురు టిడిపినాయకులు, జనసేననాయకులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెవెన్యూ మంత్రి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫిరెన్స్





**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** రాష్ట్రంలో పేద ప్రజలకు భూములపై న్యాయ పరమైన హక్కులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి రెవెన్యూ, భూముల రీ సర్వే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ మంత్రి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ అంశాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థతను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో భూముల రీ సర్వే నూరు శాతం పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ వేరఫికేషన్ పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ అంశాలు అసైన్డ్ భూములు, ఇనాము భూములు, డాట్ డ్ ల్యాండ్స్ సమస్యలు పరిష్కరించడానికి 6 జిల్లాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు భూముల పై హక్కులు కల్పించడానికి కలెక్టర్లు భాద్యత తీసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను టైం లైన్ పెట్టుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో నెల్లూరు నుండి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, తదితరులు పాల్గొన్నారు.

## గృహ రుణములు వేగవంతం చేయండి

**కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని సిటీ,రూరల్ కు సంబంధించి గృహములకు బ్యాంకు లోను మంజూరు చేయి విషయముపై బ్యాంకు అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంములోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మెప్మా సిబ్బంది,వివిధ బ్యాంకుల మేనేజర్లు తో బుధవారం నగరపాలక సంస్థ కమీషనర్ సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో అబ్దిదారులకు బ్యాంకుల ద్వారా రుణ మంజూరు వేగవంతం చేయాలని,సదరు బ్యాంకు అధికారులకు తెలియజేశారు.సదరు సమావేశము నందు ఐదు మంది లబ్దిదారులకు రూపాయలు 35 వేల చొప్పున మెప్మా వారి ద్వారా మంజూరు అయిన రుణ సొమ్మును కమిషనర్ ద్వారా అందజేయడం జరిగింది.సదరు సమావేశమునకు అదనపు కమిషనర్ శర్మద,మెప్మా పీడీ రవీంద్ర,హౌసింగ్ పీడీ వేణుగోపాల్,ఎల్.డి.ఎం హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్,అసిస్టెంట్ ఇంజనీర్లు,మెప్మా సిబ్బంది వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు బాదుడే బాదుడు అనే ప్రోగ్రాం స్టార్ట్ చేశాడు

**మాజీ మంత్రి కాకాణి**



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వాటిలో విస్మరించిందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చెప్పారు. నెల్లూరు డైకస్ రోడ్డులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఎన్నో పథకాలను ప్రజల ముందు ఉంచిందని అధికారంలో రాగానే వాటిలో ఏ ఒక్కటి అమలు కాలేదని అన్నారు. అధికారంలోకొస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తానని చంద్రబాబు నాయుడు ఇప్పుడు మాట మార్చేశారని తెలిపారు. కరెంటు చార్జీలు పెంచారని చెప్పారు. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటూ పేద మధ్య తరగతి వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వందరోజుల పరిపాలనలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చిన పాపాల పోలేదన్నారు. మూడు సిలిండర్లు అన్నారు. వాటి ఊసే లేదన్నారు. తల్లికి వందనం జాడ లేదన్నారు. ఎలక్షన్ ప్రచారంలో మీకు 15000 అంటూ మాయమాటలు చెప్పాడని అది నమ్మి ప్రజలు ఉన్నారన్నారు. కరెంటు చార్జీలు పెంచారని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరగగొట్టి పరిస్థితికి తీసుకొచ్చారని అన్నారు. హామీ ఇచ్చి ఇవ్వలేదని చెప్పడంలో చంద్రబాబును మించిన వారు ఎవరు లేరన్నారు. ఏదైతే ఎన్నికల సమయంలో ఎన్ని హామీలు అయితే ఇచ్చారో అవన్నీ నెరవేర్చాలని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, అక్టోబర్1, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు , కలిగిరి, ఉదయగిరి సర్కిల్ పరిధిలో నెలకొన్న సిబ్బంది కొరత ను తీర్చాలని, అసాంఘిక కార్యకలాపాలు, మత్తుపదార్థాల నిషేదం, లా అండ్ ఆర్డర్‌ను పరిరక్షించాలని కోరారు.



## స్వచ్ఛతహిసేవ అవగాహన ర్యాలీ




**కలువాయి అక్టోబర్ 1 ప్రభాతవార్త** స్వచ్ఛతహిసేవ, అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని మండలంలోని తెలుగురాయిపురంలో మంగళవారం నిర్వహించారు. మహాత్మాగాంధీ 150 వ జయంతి వేడుకలను నిర్వహణలో భాగంగా ఈకార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈకార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్బంగా తెలుగురాయపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి మురళీకృష్ణ, బి మస్తాన్‌బాబు, ఆర్.వి కృష్ణారెడ్డి, అదే విధంగా స్కూల్ కమీటి చైర్మన్ లక్ష్మీదేవి, పంచాయితీ కార్యదర్శి బి.వరలక్ష్మీ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు విద్యార్దులు పాల్గోని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత అదే విధంగాప్రతి పౌరుడు స్వచ్ఛతా ఉద్యమంలో బాగస్వాములు కావాలని ఆరోగ్యంగా జీవించాలని నినాదాలతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్దులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రోత్స హ బహుమతులు అందజేశారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి



**లింగసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ఎస్‌డీఏ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో నెహ్రూ యువ కేంద్ర సహకారంతో లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామ య్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఫడ్స్ డైరక్టర్ పీవీ రమణయ్య మంగళవారం ప్రారంభించారు. స్వచ్ఛతే, స్వచ్ఛత, స్వచ్ఛత సంస్కార అనే నినాదంతో మెరుగైన పారిశుధ్య నిర్వహణలో స్వచ్ఛ గ్రామాలు రూపుదిద్దుకోవాలన్న మహాత్మాగాంధీ స్పూర్తితో ఈ కార్యక్రమాన్ని భారతదేశమంతా ప్రధానమంత్రి మోడీ పంపించారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు మాట్లాడుతూ దేశ మంతా ప్రభుత్వ కార్యాలయంలోనూ పాఠశాలలోనూ కాలేజీ లోనూ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా చేయాలని అలాగే ప్లాస్టిక్ వాడకం నిషేధించి ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను వాడాలని కోరారు. ఉపాధ్యాయులు ఎం కొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ప్లాస్టిక్ లేకుండా ప్లాస్టిక్ నివారణ కొరకు పాటుపడాలని కోరారు. ఎస్‌డీఏ సంస్థ డైరక్టర్ పి.హజరత్తయ్య మాట్లాడుతూ దేశంలోనూ ప్రపంచంలోనూ ఎంత మంది జనాభా ఉన్నా అందులో ప్రతి ఒక్కరూ ఒకరికి నాలుగు 422 చెట్లు చొప్పున నాటాలనిఅలా నాటినచో పర్యావరణం సమతుల్యమై సక్రమంగా వర్షా లు వచ్చి ఎండలు తగ్గుముఖం పడతాయని చెప్పారు. కూరగాయాలకు వెళ్లే టప్పుడు గుడ్డ సంచులను తీసుకుని వెళ్లాలన్నారు. ముందుగా మీరు ఉన్న పరి సరాలు కాలేజీ ఆవరణలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఆఫీసుల్లో అదే వి ధంగా వీధులలో ప్లాస్టిక్, లేకుండా చేయాలని, దానికి పిల్లలు పెద్దలకు అవేర్నెస్ కల్పించాలని ఆయన కోరారు. అనంతరం స్కూల్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ జరిగింది. కే.వెంకటేశ్వర్లు, సుదర్శన్‌రావు, మహిళా ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలు



**లింగసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక మ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రజల్లో మూఢనమ్మకాలను పారద్రోలి విజ్ఞానాన్ని అందించేందుకు తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు తమ చుట్టు పక్కల ఉన్న సమకాలిక అంశాలపై పట్టు సాధించినప్పటికి భవిష్యత్తులో రాణించగలరని ఉద్బోదిం చారు. ఈ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల తరపున కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుష్మ, లాస్య, అంజన, ప్రైవేటు పాఠశాలల తరపున శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు అజయ్ కుమార్, మోక్షిత, అహల్య గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు అక్టోబర్ 27న జిల్లా కేంద్రంలో జరిగేచెకుముకి పోటీల్లో పాల్గొంటారని జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఎం.కొండయ్య చెప్పారు. జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు మహేంద్ర, కే.ప్రభాకర్, ఏ.నారాయణ, కే.వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్, డి.మధు, కోటేశ్వరరావు, బి.వీరేంద్రకోటయ్య పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు కాలువల పూడికను త్వరగా తీయించాలి



**లింగసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త** రాళ్లపాడు ప్రాజెక్టును ఆధారంగా చేసుకుని పని చేస్తున్న మూడు భారీ రక్షిత మంచినీటి పథకాల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం చెప్పారు. మంగళవారం రాళ్లపాడు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాకుమాను మాధవరావు, కమ్యూనిస్టు నాయకులు దామా వెంకయ్య మరి కొంత మందితో కలిసి డాక్టర్ శివరాం రాళ్ళపాడు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను పరిశీలించారు. అనంతరం రాళ్లపాడు ప్రాజెక్టు నీటి మట్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరాం విలేకర్లతో మాట్లాడుతూ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువలు చెట్లతో నిండిపోయి నీటి పారుదలకు ఎలాంటి అవకాశం లేకుండా ఉందని అన్నారు. వెంటనే అధికారులు సీజన్ మొదలు అవుతుంది కాబట్టి కాలువ మరమ్మత్తు పనులు చేయించాలన్నారు. అదే విధంగా రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల జలాలను పూర్తి స్థాయిలో తీసుకొచ్చే విధంగా కందుకూరు, ఉదయగిరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కాకర్ల సురేష్ కృషి చేయాలన్నారు. ప్రాజెక్టులో నీళ్ల కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చేపలు పట్టే వారు ఎలాంటి వ్యర్థాలను కలపకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే ప్రజలకు అందిస్తున్న మంచి నీరు స్వచ్ఛంగా ఉంటాయని అన్నారు. రక్షిత మంచినీటి పథకాలను పరిశుభ్రమైన నీటిని అందే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు పరిరక్షణ కమిటీ సభ్యులు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రేపటి నుండి శ్రీ రాపూరమ్మ తల్లికి నవరాత్రి ఉత్సవాలు



**రాపూరు, అక్టోబరు1ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లికి అక్టోబర్ 3వ తేది గురువారం నుండిదేవి శరన్నవరాత్రి ఉత్స వాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఇందులో బాగంగా 3 వతేదిగురువారం అమ్మవారికి శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారం, 4వ తేది శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 5వ తేది శనివారం శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం, 6వ తేది ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం, 7వ తేది సోమవారం శ్రీ మహా చండీ దేవి అలంకారం, 8వ తేది మంగళవారం శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం, 9 వ తేది బుదవారం శ్రీ మహా సరస్వతీ దేవి అలంకారం, 10 వ తేది గురువారం శ్రీ దుర్గా దేవి అలంకారం, 11వ తేది శుక్రవారం శ్రీ మహిషాసుమర్ధనీ దేవి అలంకారం, 12వ తేది శనివారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజు అమ్మవారికి పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోని అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి




**సైదాపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య తెలిపారు. ఇసుక క్వారీలను తెరిపించి అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య బిల్డింగ్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందించారు. భారత కార్మిక సంఘం సమాఖ్య జిల్లా నాయకులు కే.చంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సుభీక్ష పాలన



**వరికుంటపాడు, అక్టోబర్ 1,ప్రభాతవార్త** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుభీక్ష పాలన సాగిస్తు ఒకటో తేదినే పెన్షన్లు అందజేస్తు న్నామనీ మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన కనియంపాడు గ్రామంలో ఎంపిడిఓ మల్లికార్జున తో కలిసి ఆయన ఇంటింటా తిరుగుతూ తెల్లారక ముందే పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతలకు, వికలాంగులకు అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ సూచన మేరకు టిడిపి నేతలందరూ దగ్గరుండి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. వరికుంటపాడు గ్రామంలో టిడిపి నాయకులు పొద మాధవ్‌రావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణి చేశారు.

## జవహర్ భారతి కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం



కావలి రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త కావలి పట్టణంలోని జవహర్‌భారతి డిగ్రి కళాశాలనందు మంగళవారం 2024 – 25 విద్యాసంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం కళాశాల ఆవరణంలోని శంకరన్ సెమినార్ హాలునందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడారు. కళాశాల వివిధ విభాగాలు, ప్రయోగశాలలు, గ్రంధాలయం, క్రీడా మైదానం, యన్‌యస్‌యస్, యన్‌సిసి మొదలగు సదుపాయాల గురించి, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు తెలియచేయడం జరిగింది. నూతన విద్యార్థిని విద్యార్థులు కళాశాలలోని అధ్యాపకుల బోధన సామర్థ్యాలను అధ్యయన, మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని మంచి విద్యావంతులుగా ఎదగాలని కోరారు. స్వయం ఉపాధి కోర్సుగా సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి మాట్లాడారు. కళాశాలలోని క్రీడా మైదానం, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, అథ్లెటిక్ ట్రాక్‌ను ఉపయోగించుకుని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## ఆర్‌యస్‌ఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే




**బిట్రగుంట, అక్టోబర్ 1 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఆర్‌యస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పివియన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి ముఖ్య అతిథిగా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్‌వి రమణారెడ్డి అతిథిగా విచ్చేసి ఫ్రెషర్స్‌డే ఉద్దేశాన్ని విద్యార్థిని, విద్యార్థులకు తెలియచేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థుల డ్యాన్సులతో, కేరింతలతో సౌండ్‌బాక్స్ ప్రతిధ్వనులతో కళాశాల క్యాంపస్ మారుమ్రోగింది. హెచ్ అండ్ యస్‌హెచ్ ఒడి డాక్టర్ లక్ష్మి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ క్యారమ్స్‌కు ఎంపికైన : బుచ్చి బాలికల హైస్కూల్ బాలికలు



బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త నెల్లూరు లో జరిగిన స్కూల్‌గేమ్స్ క్యారమ్స్ జిల్లా ఎంపికలలో బుచ్చిరెడ్డిపాళెం బిబి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు నైనిత, మనివర్ధిని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.నాగలక్ష్మి, ఎన్ ప్రవీణకుమారి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు క్రీడాకలలో కూడా అనేక సార్లు బహుమతులు సాధించడం హర్షనీయం

## తుమ్మలపెంట బీచ్‌ను శుభ్రం చేసిన విక్రమ సింహపురి ఎన్‌ఎస్‌ఎస్



కావలి, అక్టోబరు 1 ప్రభాతవార్త కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ స్నాతకోత్సవ కేంద్రం స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో కావలి తుమ్మలపెంట బీచ్‌ను మంగళవారం శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. తుమ్మలపెంట బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నెహ్రూ యువ కేంద్రం, ఒట్టూరు మోడల్ స్కూల్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుశీల, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్, నోట్ పుస్తకాలు పంపిణీ



**కందుకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** కందుకూరు మండలం మాల్యాద్రి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా మాచవరం, వై.కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్లేట్లు, వాటర్ బాటిల్స్, గడియారం అందజేయడం జరిగింది. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి గౌతమ్ శివతేజ వారి మిత్రబృందం కలిసి చిన్న వయసు నుంచే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద ఎస్టీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఏవీ మూర్తి సూచనతో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు, బాటిళ్లు పంపిణీ చేయడం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చీదెళ్ళ కృష్ణ, మేక్ ఏ చేంజ్ సొసైటీ ఫౌండర్ పి.గౌతమ్ శివ తేజ, ఎన్.చిరంజీవి, కేవీ నాగేంద్రబాబు, ఎస్.ప్రవీణ్, మాల్యాద్రి కాలనీ ఉపాధ్యాయురాలు జే.పద్మ, ప్రధానోపాధ్యాయులు ఏవీఆర్ మూర్తి, ఎస్ఎంసీ చైర్మన్ పరుచూరి మాధవరావు, వీసీ కొమర సరోజిని పాల్గొన్నారు.

## టీడీపీకి ఓట్లేసినందుకు వీధుల్లో కరెంట్ కట్

**మనుబోలు ,అక్టోబర్ 1, ప్రభాతవార్త** టీడీపీకి ఓట్లేశామని రాత్రి పూట వీధుల్లో కరెంటు లేకుండా చేశారని కాగితాలపూరుకు చెందిన ఎస్టీ కాలనీలో రెండు వీధుల్లో గిరిజన కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల పూర్తయిన తరువాత ఇక్కడ నివసిస్తున్న గిరిజన కుటుంబాలు ఉండే వీధుల్లో రాత్రిపూట అందకారం నెలకొంది. ఎలక్షన్ ముందు వరకు వెలుగుతున్న లైట్లు ఎలక్షన్ తరువాత వెలగడం ఆగిపోయాయి. ఫలితంగా రెండు వీధుల్లో చీకట్లు అలుముకున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కాగితాలపూరు గ్రామంలో వైకాపా హవా కొనసాగుతుంది. ఆ గ్రామ సర్పంచ్ ఏడుకొండలు వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధి కావడంతో ఆ రెండు వీధుల్లో కరెంటు లేకుండా చేశాడని కొందరు గిరిజనులు ఆరోపిస్తున్నారు. తమ కాలనీకి పక్కనే ఉన్న జగనన్న కాలనీలో ఎవరు నివాసాలు లేకపోయినా రాత్రులు వీధి దీపాలు వెలుగుతున్నాయని, తాముండే ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని చెప్తున్నారు. ఈ విషయమై సర్పంచ్ ఏడుకొండలును ప్రశ్నించగా పార్టీ ఫీలింగ్ తో ఆ పని చేయలేదని, గ్రామంలో చాలా చోట్ల వీధి లైట్లు కాలిపో యాయని చెప్తారు. చేసిన పనులకు బిల్లులు లేవని ఏడుకొండలు వాపోయారు. ఈ రెండు వీధుల్లో కూడా దసరా లోపల వీధి దీపాలు వెలిగిస్తానని చెప్పారు. గిరిజనులు అనుకున్న విధంగా అలాంటిదేమి లేదని, వారి ఆరోపణల్లో వాస్తవం లేదని సర్పంచ్ ఏడుకొండలు ఖండించారు.

## ఉపాధ్యాయ అర్హత పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**కావలి, అక్టోబరు 1 ప్రభాతవార్త** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ 2024)లను పకడ్బందీగా నిర్వహించాలని గుంటూరు ఎపి ఓపెన్ స్కూల్ డైరెక్టర్, రాష్ట్ర పరిశీలకులు నాగేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం కావలి పిబిఆర్ విట్స్ ఇంజనీరింగ్ కళాశాలను ఆయన సందర్శించారు. రాష్ట్ర పరిశీలకులు నాగేశ్వరరావుకు కావలి ఉప విద్యాశాఖాధికారి పి.రఘురామయ్య స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఈ పరీక్షల నిర్వహణపై ఆయన పలు సూచనలు అందజేశారు. అభ్యర్దుల యొక్క హాల్‌టికెట్‌లో ఏమైనా తప్పిదాలు వుంటే సరైన ధృవపత్రాలు తీసుకుని వాటిని సరిచేయాలన్నారు. ఆ వివరాలను రోజు వారి జిల్లా కేంద్రానికి తెలియజేయాలన్నారు. పరీక్షల అనంతరం చివరి రోజు సరి చేసినటువంటి నామినల్ రోల్స్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి అందజేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, టాయలెట్ సౌకర్యం, ఎలక్ట్రిసిటీ, మెడికల్ సౌకర్యంతో పాటు భద్రత కల్పించాలన్నారు. టెట్ 2024 పరీక్షా కేంద్రాలైన కావలి పిబిఆర్ ఇంజనీరింగ్ కళాశాల, బోగోలు ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరు పొట్టేపాళెంలోని ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించినట్లు రాష్ట్ర పరిశీలకులు నాగేశ్వరరావు తెలిపారు. ఆయన వెంట నెల్లూరు, కావలి ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజవోలుపాడు గ్రామాన్ని పంచాయతీగా మార్చండి




**మనుబోలు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** మండలంలోని రాజవోలుపాడు గ్రామాన్ని పంచాయతీగా మార్చాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వీరంపల్లి పంచాయతీల్లో రాజవోలుపాడు గ్రామం ఉండిపోయిందని ఫలితంగా అభివృద్ధిలో వెనుకబడిందని ఆ గ్రామ టీడీపీ నాయకులు యాళ్ళ యానాది నాయుడు తెలిపారు. వీరంపల్లి పంచాయతీ చాలా పెద్దదని, వీరంపల్లి పంచాయతీలో కొండుపాలెం, అరుంధతివాడ, హరిజనవాడ, లింగారెడ్డిపల్లి, నాయుడుపల్లి, పడమటఅరుంధటివాడ ఉన్నాయని యానది నాయుడు తెలిపాడు. ఈ నేపధ్యంలో రాజవోలుపాడును ఈ గ్రామం నుండి విడదీసి ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పంచాయతీ కోసం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని యానాది నాయుడు పేర్కొన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త** : దీర్ఘకాలిక వ్యాధులతో , మం డలంలో ఉన్న రోగులు మందుల వాడకం విషయంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా వాటిని వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పడుగుపాడు, తదితర ప్రాంతాల్లో ఎఫ్‌ఏపీ కార్యక్రమాన్ని మంగళవారం ( నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల వాడకం విషయంలో నిర్లక్ష్యం చూపితే ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా ఈ సచివాలయ పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## టెట్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 3వ తేది నుంచి 21వ తేది వరకు ఏపి టెట్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని డిఆర్‌ఓ లవన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఏపి టెట్ పరీక్షల నిర్వహణపై సమన్వయ అధికారులతో డిఆర్‌ఓ లవన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4 పరీక్ష కేంద్రాల్లో ఈ నెల 3వ తేది నుంచి 21వ తేది వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 9395 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు మరుగుదొడ్లు తదితర అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా ముందుగా పరిశీలించాలని సూచించారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య, శిభిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఏపిఎస్‌ఆర్టిసి అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని అధికారులకు సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్డులో గల నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, పొట్టే పాలెం సమీపంలో గల అయాన్ డిజిటల్ జోన్, కావలిలో ఉదయగిరి రోడ్డులో గల విశ్వోదయ కళాశాల, కడలూరు ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో టెట్ పరీక్షలు నిర్వాహణకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థులందరూ కూడా పరీక్ష సమయానికి ఒక గంట ముందే చేరుకునేలా సంసిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిఇఓ రామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 182 మద్యం షాపులు మంజూరు

### ఎక్సైజ్ డిసి శ్రీనివాసులు నాయుడు



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 1, ప్రభాతవార్త** 2024 – 26 సంవత్సరాలకు గాను నూతన ఎక్సైజ్ పాలసీ అమలులో భాగంగా జిల్లాలో 182 రిటైల్ లిక్కర్ షాపులు మంజూరైనట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి ఏ శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా జిల్లాకు 182 రిటైల్ లిక్కర్ షాపులు మంజూరు చేసిందన్నారు. అక్టోబర్ 1 నుండి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని ఔత్సాహిక వ్యాపారస్తులు రిటైల్ లిక్కర్ షాపులు కొరకు అక్టోబర్ 9వ తేది సాయంత్రం 5 గంటలు లోపు ఆన్‌లైన్ లేదా ఆఫ్ లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని దరఖాస్తులు సమర్పించవల్సి ఉందన్నారు. జిల్లాలోని నెల్లూరు 1, నెల్లూరు 2, కావలి, కోవూరు, బుచ్చిరెడ్డి పాలెం, ఇందుకూరుపేట, ఆత్మకూరు, పొదలకూరు, కందుకూరు తదితర ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లలో రిజిస్ట్రేషన్ చేసిన దరఖాస్తులు అందించవచ్చునన్నారు. అక్టోబర్ 11వ తేది ఉదయం 8 గంటలకు నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్‌చే డ్రా ద్వారా ఎంపిక చేయబడుతుందని, అదే రోజున ఎంపికైన వారి జాబితా తెలియజేస్తామన్నారు. 12 నుండి 2026 సంవత్సరం సెప్టెంబర్ 30 వరకు లైసెన్సు ద్వారా అమ్మకాలు జరువుకోవచ్చునని తెలిపారు.

## అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ బాలికల జిల్లా జట్టు ఎంపిక



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త** : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండర్–19 బాలికల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ జిల్లా బాలికల జట్టును మంగళవారం క్రీడా ప్రాంగణంలో ఎంపిక చేశారు. ఎంపికైన ఈ క్రీడా జట్టు నవంబర్ నెలలో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారని అండర్–19 స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ కార్యదర్శి శ్రీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ఫిజికల్ డైరెక్టర్ వి. రేణుక, కె. దేవిక, వై. జ్యోతి, కె. అరుణ, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ తులసి, తదితరులు ఉన్నారు.

**బాలికల జట్టు వీరే..** గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అండర్–19 విభాగంలో ఎంపికైన బాలికల జట్టు కె. గీతిక, బి. స్వాతి, బి. పద్మావతి, కె. సుమశ్రీ, పి. కీర్తన, ఏ. జగతి సింగ్, బి. రుతు, జి. మహిమ, కె. బాల చంద్రిక , ఏ. అనిక్రిష్టియానా ఉన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించిన అల్లూరు విద్యార్థులు



**అల్లూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త** అల్లూరు మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో ఇస్కపల్లి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు వై.శిరీష, కె.హరిణి, అశ్వనిలు ప్రథమ స్థాయిలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి తెలిపారు. గెలుపొందిన విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు. అల్లూరు ఆర్‌కెజెసి విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూర్పుగోగులపల్లి విద్యార్థులు, నార్తుమోపూరు విద్యార్థులు, అల్లూరు సుబ్బయ్య విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

## సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించుకుని మూఢనమ్మకాలను విడనాడాలి



**కావలి రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త** విద్యార్థులు సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించుకుని మూఢనమ్మకాలను విడనాడాలని డాక్టర్ శివప్రసాద్ తెలియ చేశారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంనందు కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణ,కావలి మండలస్థాయి చెకుముఖి టాలెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ ఆనంద్‌లు పాల్గొని జనవిజ్ఞానవేదిక పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. కావలి పట్టణ మరియు మండలం నుండి 26 పాఠశాలలు పాల్గొనగా వాటిలో కావలి పట్టణ ప్రైవేటు స్కూల్స్ తరపున కావలి వొవెల్ మినర్వ ఇంగ్లీషు మీడియం స్కూల్, నలంద టాలెంట్ ఇంగ్లీషుమీడియం స్కూల్, కావలి పట్టణ గవర్నమెంట్ స్కూల్స్ తరపున కావలి జిల్లా పరిషత్ గార్ల్స్ హైస్కూల్, కావలి రూరల్ మండలం నుండి గౌరవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను అక్టోబర్ 27వ తేది నెల్లూరులో జరుగబోవు జిల్లా చెకుముఖి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక కావడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా కార్యదర్శి పాపిశెట్టి జానకిరామ్, కావలి రూరల్ మండలం అధ్యక్షులు పద్మనాభం, పట్టణ ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, సి.కల్లయ్య, సంయుక్త కార్యదర్శులు సిహెచ్ శారద, షేక్ ఖాదర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ విశ్రాంత రీజనల్ మేనేజర్ సివి రమేష్‌బాబు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పల్లకిసేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకుమార్‌స్వామి,భక్తులు ఉన్నారు.

## నడింపల్లిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి



**కావలి రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితి నడింపల్లి గ్రామనందు మంగళవారం నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి పెనెబాపల వెంకటేశ్వర్లు యన్‌టిఆర్ భరోసా పెన్ష న్లను సచివాల సిబ్బంది సహకారంతో పంపిణి చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రథసారధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాలతో పెన్షన్‌దారులకు ఉదయాన్నే నిద్రలేపి పెన్షన్లను పంపిణి చేయడం జరిగింది. పెన్షన్‌దారులు సంతోషం వ్యక్తం చేసి నారా చంద్రబాబునాయుడుకు, దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఆధునిక వైద్యరంగంలో రక్తం యొక్క అవసరాలు పెరిగాయి



**కావలి, అక్టోబర్ 1 ప్రభాతవార్త** ఆధునిక వైద్యరంగంలో రక్తం యొక్క అవసరాలు పెరిగాయని టీం సేవియర్స్ సభ్యులు, రక్తదాన ప్రేరేపకులు జగదీష్, జయంత్‌లు తెలిపారు. కావలి 8వ వార్డు మున్సిపల్ హైస్కూల్‌లో మంగళవారం యన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన దినోత్సవం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వారు మాట్లాడారు. బాల్యంనుండే రక్తదానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ ఆపరేషన్ల సమయంలో, ప్రమాదాలలో గాయపడినవారికి, ప్రసవించే తల్లులకు రక్తం సకాలంలో అందకపోతే మరణించే అవకాశం ఉందన్నారు. అవసరాలకు తగ్గట్లుగా రక్తం లభ్యం కావడంలేదన్నారు. దేశంలో ఉండే యువత జీవితంలో కనీసం ఒకసారి రక్తదానం చేసినా రక్త కొరత ఉండదన్నారు. సాధారణ ఆరోగ్యం కలిగిన వ్యక్తి సంవత్సరంలో నాలుగుసార్లు రక్తదానం చేయవచ్చునని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే 18 సంవత్సరాలు నిండిన తర్వాత రక్తదానం చేస్తామని, రక్తదానాన్ని ప్రోత్సహిస్తామని సాటి ప్రాణాలను కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల విద్యార్థులకు రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు రక్తం, రక్తదానం ఆవశ్యకతలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.సుజాత, యన్‌సిసి అధికారి కెబి కిరణ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు యం.జనార్ధన్ రెడ్డి, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రక్తదాన దినోత్సవాలను అక్టోబర్ నెలంతా నిర్వహిస్తాం



**కావలి, అక్టోబర్ 1 ప్రభాతవార్త** జాతీయ రక్తదానదినోత్సవాలను అక్టోబర్ మా సమంతా నిర్వహిస్తామని కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్ తెలిపారు. జాతీయ రక్తదాన దినో త్సవం సందర్భంగా కావలి శ్రీచైతన్య డిగ్రీ కళా శాల విద్యార్థులు మంగళవారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీచైతన్య డిగ్రీ కళాశాల యన్‌యస్‌యస్ కోఆర్డినేటర్ పివి .సాయితేజ ఆధ్వర్యంలో 25 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సాయి తేజ పదిహేనవసారి రక్తదానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడారు. జిల్లాస్థాయిలో అక్టోబర్ 3వతేది అత్యధికంగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లను సత్కరించే కార్యక్రమం నెల్లూరులో జరుగుతుందన్నారు. పట్టణ, మండల స్థాయిల్లో మోటివేటర్ల అభినందన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రతి విద్యాసంస్థలో రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థి దశలోనే రక్తదానంపై అవగాహన కల్పించడం ద్వారా రక్తం కొరతను, నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళిక ప్రకారం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తామన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ జానకిరామ్ ప్రత్యేకంగా అభినందించారు.

## సాయిబాబా 16వ వార్షికోత్సవ వేడుకలు

**విడవలూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** మండలం దంపూరు గ్రామంలో వెలసియు న్న శ్రీ సాయిబాబా 16వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం జరగనున్నట్లు టిడిపి నాయకులు దూది విజయ రాఘవన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, మాజీ శాసన సభ్యురాలు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రానున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి కృపాకటాక్షం పొందాలని పిలుపునిచ్చారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**గుడ్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** గుడ్లూరు మండలంలో అక్టోబర్ నెల ఒకటో తేదీ తెల్లవారుజామున నుంచే ప్రభుత్వ అధికారులచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పీడీడీ ఆర్డిఏ సాంబశివారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీ ప్రభుత్వ అధికారుల ద్వారా ఇంటి వద్దకే వచ్చి వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పంపిణీ చేయడంతో పెన్షన్ దారులు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎంపీడీఓ వెంకటేశ్వరరావుతో పాటు పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంటు కోత

**నెల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని 33/11 కేవీ బీవీనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ లెక్చరర్స్ కాలనీ ఫీడర్ నందు మరమ్మత్తులు, చెట్లకొమ్మల తొలగింపు కారణంగా లెక్చరర్స్ కాలనీ, మాగుంట లేఅవుట్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు.

## రామచంద్రయాదవ్‌కి ధన్యవాదాలు తెలిపిన యాదవ జేపీసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం



**ఉలవపాడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** తిరుమల వెంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదంపై జరుగుతున్న ప్రచారానికి సంబంధించి పుంగనూరు నుండి తిరుమల వరకు పాదయాత్ర నిర్వహించిన భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు ముగింపు సందర్భంగా వెంకటేశ్వరస్వామి వారి భక్తులకు ఎలాంటి అపోహలు లేకుండా పోవాలంటే నేను 1000 ఆవులు ఇస్తాను మరో లక్ష ఆవులను సమీకరిస్తానని దేవస్థానం వారు డైరీని ఏర్పాటు చేయాలని ప్రకటించిన రామచంద్ర యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేపీసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాజకీయ పార్టీ వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉందని ఎంతో పవిత్రంగా భావించేటువంటి లడ్డు ప్రసాదంపై భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తిరుమల దేవస్థానం స్వయంగా పాల డైరీ ఏర్పాటు చేసుకుని ప్రసాదానికి అవసరమైన ఆవు నెయ్యిని సొంతంగా ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎలాంటి అపోహలు ఉండవని రామచంద్ర యాదవ్ సూచించిన విధంగా 1000 ఆవుల నుండి లక్ష ఆవులతో సొంతంగా నెయ్యి తయారు చేసుకుని లడ్డు ప్రసాదానికి ఉపయోగించుకోవాలని అలాగే వందలాది మందికి ఉద్యోగ జఅవన అవకాశాలు కూడా ఏర్పడతాయని శ్రీనివాసుడు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆరుగురు కరేడు విద్యార్థులు ఎంపిక

**ఉలవపాడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలోని కరేడు పాతాళం వెంకట సుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. సోమవారం సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరిగిన అండర్-19 ఉమ్మడి ప్రకాశం జిల్లా వాలీబాల్, కబడ్డీ,టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన పదో తరగతి చదువుతున్న వి.భారతి, వి.మేఘన, కే.సుష్మ వాలీబాల్ జట్టుకు, కే.నిరీష, వి.రోహిణి కబడ్డీ జట్టుకు 9వ తంగతి చదువుతున్న బి.నందిని టెన్నికాయట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఒగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. వీరు వివిధ జిల్లాల్లో జరిగే వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయట్ రాష్ట్ర స్థాయి టోర్న మెం ట్‌లో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీచైర్మన్ కోటంగారి బాలేశ్వ రరావు,పాఠశాల సీనియర్‌ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రటరీ కే.కృష్ణ,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతరసిబ్బంది, గ్రామస్తులు అభినందిం చారు.

## పేదల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**ముత్తుకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** పేదల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఐటి విభాగ నాయకులు తిరుమలశెట్టి సతీష్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీల లోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎంత కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే సోమిరెడ్డి పైన వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసంగా లేదన్నారు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడాలి తప్ప లేనిపోని విమర్శలు చేయడం వైసిపి నాయకులు తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాటరి నాగేంద్రబాబు, అత్తిపాటి సురేష్, దాసరి శివప్రసాద్, వలిపి వెంకటేశ్వర్లు, పసుపులేటి శివ జయరామయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆర్ధిక ఇబ్బందులోనూ సంక్షేమ పథకాలు అమలు



**ముత్తుకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ప్రభుత్వం ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని టిడిపి తిరుపతి పార్లమెంట్ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బ్రహ్మదేవం పంచాయితీలో పలు బూతుల్లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతి సిఎం చంద్రబాబు నాయుడుని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా చేసి ఆర్ధికంగా ఇబ్బందులు ఎదురు కుంటున్నా ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా సిఎం చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఆలూరు విష్ణువర్ధన రావు, కలికి మధుసూధన్ రెడ్డి, చింతా సుబ్బరామిరెడ్డి, దువ్వూరు ప్రభాకర్ రెడ్డి, పిన్నప రెడ్డి దయాకరరెడ్డి, బొబ్బేపల్లి అంకయ్య, దాసరి శ్రీనివాసులు, మారుబోయిన వెంకటరమణయ్య, షేక్ మౌలాలి, మైపాటి రవి, దాసరి రామకృష్ణ, నెట్టాంబాక రాంమోహన్, గోలి రాము, మారుబోయిన జయరామయ్య, తంబి రామయ్య, పర్వతాల రమణయ్య, పర్వతాల శివయ్య, ఆలపాక వెంకయ్య, నాగరాజు, పర్వతాల ప్రసాద్, పల్లాల రవీంద్ర, మేకల శివ, ఆరెడ్డుల శీను తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగుల్లో మెలుకువలు పాటించండి



**వరికుంటపాడు, అక్టోబర్ 1,ప్రభాతవార్త** : రైతన్నలు సాగుచేసే పంటల్లో మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడిని సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని గువ్వాడి, తూర్పుబోయమడుగుల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు తగిన సలహాలు,సూచనలు అందజేశారు.బత్తాయి పంట సాగులో సూక్ష్మదాతు లోప సవరణకు ఫార్ములా-4,ఫార్ములా-6 అనే మందును పిచికారి చేసుకుంటే పంట ఆరోగ్యంగా ఉండి అధిక దిగుబడిని పొందవచ్చని సూచించారు.వరి పంటను పరిశీలించగా అందులో ఉల్లికోడు సమస్యను గుర్తించి సమస్య పరిష్కారానికి తగిన సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమములో ఎంఏసి సిబ్బంది హజరత్తయ్య,గ్రామ వ్యవసాయా సహా యకులు మిట్టా ఆదిత్య,పవన్‌కుమార్ ,పశుసంవర్ధక సహాయకులు బాబు రావు,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుపల్లిలో పించన్లు పంపిణీ



**మర్రిపాడు, అక్టోబర్1ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్‌టిఆర్ భరోసా పించన్లు మంగళవారం మర్రిపాడు మండల కేంద్రంలోని బాలుపల్లి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీఅధ్య క్షుడు శాఖమూరి నారాయణ సలహాపై ఎన్‌టిఆర్ భరోసా పించన్లు టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్‌బాషా,సచివాలయసిబ్బందిపంపిణీ చేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఆశవర్కర్ల నిరసన



**ఆత్మకూరు, అక్టోబర్1ప్రభాతవార్త:** ఆత్మకూరు ప్రభుత్వ అర్బన్ ప్రాధమిక వైద్యశాల ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఆశవర్కర్లు ధర్నానిర్వ హించారు. కలిగిరి మండలం రావులకొల్లు గ్రామంలో ఆశ వర్కర్‌గా పనిచేస్తున్న విజయమ్మ ను రాజకీయ కక్షతో విధుల నుండి తొలగించారని వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఈవిషయంపై వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు పట్టణ అధ్యక్షుడు ఆత్మకూ రునాగయ్య,కార్యదర్శి హజరత్తయ్య,ఆత్మకూరు ప్రాంతఆశవర్కర్లు హాజ‌య్యారు.

## పోలినేనిపాలెం స్కూలులో శుబ్‌దిన్ కార్యక్రమం



**వలేటివారిపాలెం అక్టోబరు 1, ప్రభాతవార్త** మండలంలోని పోలినేనిపాలెం యూ పీ స్కూలులో మంగళవారం 'శుబ్‌దిన్ భోజన్' అనే కార్యక్రమంను నిర్వహిం చారు.ప్రధానోపాధ్యాయులు సామ్యేలు ఆధ్వర్యంలో దాత కందుకూరు దక్కన్ బ్రాడ్ బ్యాండ్ ప్రొప్రయిటర్ రవికుమార్ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించారు.దీంతో సుమారు 64మంది విద్యార్దులకు శుచిశుభ్రతా నాణ్యతా ప్రమాణాలతోకూడిన పౌష్టికాహార పదార్దాలను వండి వడ్డించారు.ఈ కార్యక్ర మంలో ఎంఈవో -2 మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్దుల ఆరోగ్యదృష్ట్యా నిత్యం పౌష్టికాహారాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు .ఇం దుకు సహకరించిన రవికుమార్,ప్రోత్సహించిన హెచ్‌ఎం సామ్యూల్‌లు పలు వురికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంతోపాటు ఎమ్మార్పీ నాగరా జు, హిందీ పండిట్ సుప్రియతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ 155 జయంతి వేడుకలను మంగళ వారం డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వ హించారు. నారాయణపురం పాఠశాలలో ముందస్తు వేడుకలను నిర్వహించినట్లు ఆయన తెలి పారు.జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. అనంతరం పేరెంట్స్ కమీటి చైర్మన్ మోర్ల గోవర్ధన్ మాట్లాడుతు సత్యం ,అహింసలను ఆయుధాలు గా చేసుకొని దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. అనంతరం డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడు తు స్వాతంత్ర ఫలాలను చక్కగా అనుభవిస్తు శ్రద్దగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకున్నప్పుడే జాతిపిత మహాత్మాగాంధీకి నిజమైన నివాళి అని అ న్నారు. ఉపాధ్యాయురాలు కల్పన మాట్లాడుతు యువత అహింసను విడనాడి అహింసా మార్గంలో అందరు స్నేహపూర్వకంగా నడుచుకోవాలని కోరారు. ఈవేడుకలలో గాంధీ గెటప్ వేసిన అబ్బాయి అందర్ని అలరించాడు.విద్యా ర్థుల కు బహుమతులు పం పీణిచేరు. ఈకార్యక్రమంలో స్వీపర్‌నాగమణి, రాజమ్మ, తాటిపర్తి మురళీ,గుమ్మప్ర సాద్, పీర్లమధు,తాటిపర్తిపెంచలమ్మ,విద్యార్దులు పాల్గోన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో భక్తురాలిపై దాడి



**బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికా ర్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో ఒ మహిళా భక్తురాలు త నపైన ఆలయం లోని చీరల వ్యాపారి దాడి చేశారంటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. స్వీకరించిన సమాచారం మేరకు సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి చెందిన వెంకటరమణమ్మ ఆమె కోడలితో కలిసి కామాక్షితాయిని దర్శించుకుని ఆలయంలో అమ్మవారి చీరలు వేలంపాట ఆమ్మే దుకాణం వద్దకు వెళ్లినట్లు తెలిపారు. ఈక్రమంలో అక్కడున్న వ్యాపారికి మహిళలకు మద్యవాగి వ్వాదం చోటు చేసుంది . వాగ్వివాదం చిలికిచిలిక గాలివానగా మారింది.చీరల వ్యాపారి తమపైన దాడిచేశారని చీరల వ్యాపారి అసభ్య పదజాంతో మహిళలని కూడా చూడకుండా తిట్టారని వారు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ,బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. చీరల వ్యాపారి కూడా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సిఐ శ్రీనివాసులురెడ్డి కేసు విచారిస్తున్నారు.

## నేడు,రేపు ప్రత్యేక గ్రామ సభలు



**వరికుంటపాడు, అక్టోబర్ 1,ప్రభాతవార్త** : మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో బుధవారం ,గురువారాల్లో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మల్లికార్జున తెలిపారు.బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యాక్రమములో భాగంగా స్వచ్ఛభారత్ దివాస్ గ్రామ సభలను చెత్త నుండి సంపద త యారీ కేంద్రాల వద్ద సభలను నిర్వహి స్తామన్నారు.అలాగే గురువారం 3 వ తేది రెగ్యులర్ గ్రామ సభలను పంచాయ తీల్లో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మల్లికార్జున తెలిపారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో విజయదుందుభి మోగించిన ఆదాని పాఠశాల విద్యార్థులు



**ముత్తుకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ఆదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2024 - 25లో విజయదుందుభి మోగించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల తెలిపారు. నెల్లూరు జిల్లా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలలో తమ స్కూల్‌కి చెందిన ఏడుగురు విద్యార్థులు టివిఎస్ సాకేత్, పి. జ్యోతిరదిత్య, సివిఎస్ మనమంత్, షేక్ మీర్, బి. శ్రీకర్, ఎంవి సుజల్ నిశాంత్, ఆయుష్, ఠాకూర్ రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. అలాగే జిల్లా స్థాయి అండర్ 14 తైక్వాండ్ సెలక్షన్ పోటీలలో మా పాఠశాల విద్యార్థిని లాస్యప్రియ, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన అవకాశాలు ఇస్తూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యం పెంచుతూ, శారీరక మానసిక బలాన్ని నింపుతూ అన్ని రంగాలలో ముందుంటామని చెప్పారు. సరైనటువంటి శిక్షకుల ఏర్పాటులో రాష్ట్ర స్థాయిలోనే కాదు జాతీయ స్థాయిలో మా విద్యార్థులు పాల్గొనాలి అనేదే మా లక్ష్యం అని తెలియజేశారు. అదాని పాఠశాల విద్యార్థులు చదువుతో పాటుగా, క్రీడల్లో కూడా అద్భుత విజయాలు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. పాఠశాల క్రీడా ఉపాధ్యాయులుకు సహపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. అకాడమిక్ హెడ్ రాబిన్, కోఆర్డినేటర్‌లు సుమన్, దేవకీ, ఉష పాల్గొన్నారు.

## ప్రజలను ఆదుకోవడమే ముఖ్యమంత్రి లక్ష్యం



**విడవలూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మ కంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని కూటమి నేతలు వెల్లడించారు. కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాలతో మండలంలో గ్రామ సచివాలయం సిబ్బందితో పెన్షన్లు పంపిణీ జరిగింది.పం చాయితీ కార్యదర్శులు ఉదయ్‌కుమార్, ప్రసాద్, వీఆర్‌వో వెంకటేశ్వర్లు, తుళ్లూరు మాధవ్, రఘు, తిరుపతి, ఆవులరవిచంద్ర, కుడుములు మల్లికార్జున్, ముద్దలూరు రాజా, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా హేమంత్ కుమార్



**వరికుంటపాడు, అక్టోబర్ 1,ప్రభాతవార్త :** వరికుంటపాడు మండలబ నూతన తహశీల్దార్‌గా పసుపులేటి హేమంత్ కుమార్ మంగళవారం స్థానిక కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన జలదంకి మండల తహశీల్దార్ గా విధులు వరికుంటపాడు మండలానికి వచ్చారు .ఇక్కడ తహశీల్దార్‌గా ఉన్న మహమ్మద్ హుస్సేన్ నెల్లూరు కలెక్టరేట్ కు బదిలీపై వెళ్ళారు.నూతన తహశీల్దార్‌గా నియమితులైన పసుపులేటి హేమంత్ కుమార్ గతంలో మండలంలో తహశీల్దార్ గా విధులు నిర్వహించారు.మండలంపై మంచి పట్టు కలిగిన అధికారి కావడంతో తమ సమస్యలు తీరుతాయని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తహశీల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన పసుపులేటి హేమంత్ కుమార్ కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉండి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## జీవన ఎరువులపై రైతులు దృష్టి పెట్టాలి



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** ప్రస్తుతం వరికోతలు పూర్తి కావచ్చాయని, రైతులు మరలా రబీ పంటకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో జీవన ఎరువులు అయిన అజోస్పైరిల్లమ్, పాస్ఫేట్ సాల్యూ బులైజింగ్ , అజిటోబాక్టర్, సురోమోనాస్, ట్రైకో దర్మావినిడిలను 50 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుడోమోనాస్ ట్రోకోడర్మావినిడి కిలో కిలో చొప్పున 90 కిలోల పశువుల ఎరువులో కలిపి దుక్కిలో వేసుకున్నట్లు అయితే తెగుళ్లను అరికట్టవచ్చన్నారు. అదేవిధంగా అరటి, కూర గాయల్లో కుళ్ల తెగుళ్ల రాకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు. రాజుపాలెంలోని ఏఎంసీ గోదాముల్లో రైతులు ధాన్యం నిల్వ చేసుకుని మంచి ధర వచ్చే వరకు దాచుకునే అవకాశం ఉందని, ఏఎంసీ ఉద్యోగులు టి. కోటేశ్వరరావు, ఎం. మల్యాద్రిలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ గోదాములో దాచుకున్న పంటకు ఆరునెలల వరకు రైతులు ఎటువంటి అద్దె కూడా కట్టనవసరం లేదన్నారు. వీఏఏ నారాయణ, వీఎఫ్ఏ కోటేశ్వరమ్మ, పశు సహయకులు ఎస్‌కే ఆసిద్‌బాషా, రైతులు ఉన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థులు నేర్చుకోవాలి



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త** : విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి ప్రశ్నించడం నేర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మాదాల రాము తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయి చెకుముఖి ప్రతిభా పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ అంశంలో అయినా గుడ్డిగా అనుకరించడకుండా శాస్త్రీయమైన ఆటోచనలు కలిగి ఉండా లన్నారు. సమాజంలో ఉన్న మూడనమ్మకాల జోలికి వెళ్లరాదన్నారు. ప్రతి ఏటా జనవిజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుజన ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల గౌరవ అధ్యక్షులు ఎస్‌కే గౌస్, ఉపాధ్యక్షులు శ్రీశైల, కోశాధికారి షేక్ రంతుల్లా, గ్రంథాలయ బాండాగారి సురేంద్రరెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

## విద్యుత్ సాక్‌తో 4 గేదెలు మృతి



**మర్రిపాడు, అక్టోబర్1ప్రభాత వార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లి సమీప పొలాల్లో విద్యుత్ షాక్‌తో నాలుగు గేదెలు మంగళవారం మృతిచెందాయి. బ్రాహ్మ ణపల్లికి చెందిన చెన్ను పిచ్చిరెడ్డికి సంబంధించిన ఈ గేదెలు సమీప పొలాల్లో మేత మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి గేదెలు అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు 2లక్షల రూపాయలు ఉంటుందని పిచ్చిరెడ్డి తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

## సైదాపురంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం



**సైదాపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని సొసైటీ కార్యాలయం వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి అనుబంధ శాఖలుపాల్గొని తమ శాఖలో ఉన్న ప్రభుత్వ పథకాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మండల అధికారి ఆనంద్, వీఏఏ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ శాఖ మంత్రిని కలిసిన సత్యం రెడ్డి



**విడవలూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ ఆలోచనలతో పనిచేస్తున్న రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితని విజయవాడ ఆమె నివాసంలో నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు గ్రామానికి చెందిన ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్తివోలు సత్యం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు పలువురు ఉన్నారు.

## ఈవోపిఆర్‌డి గా షేక్ నాగూర్‌వళి



**వరికుంటపాడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** : వరికుంటపాడు మండల పరిషత్ విస్తరణా ధికారి గా షేక్ నాగూర్‌వళి మంగళవారం భాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓ మల్లికార్జున ను కలిసి ఆయన జాయినింగ్ ఆర్డర్ ను అంద జేసి విధుల్లో చేరారు. ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా కొవూరు ఈవోపిఆర్‌డి గా విధులు నిర్వహిస్తు బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమములో కార్యాలయ జూనియర్ సహాయకులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే





**కందుకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** పందలపాడు గ్రామంలో అక్టోబర్ నెల ఒకటో తేదీ తెల్లవారుజామున నుంచే ప్రభుత్వ అధికారులచే పంపిణీ చేయుచున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆదిలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్ శశికళతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. మోషే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీ ప్రభుత్వ అధికారుల ద్వారా ఇంటి వద్దకే వచ్చి వృద్దులు, వితంతువులకు రూ.4వేలు, రూ.6వేలు పెన్షన్లు పంపిణీ చేయడంతో పెన్షన్ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మోషే మీడియాకు తెలియజేశారు. వాలంటరీ వ్యవస్థతో సంబందం లేకుండా ఒకటో తేదీన ప్రభుత్వ అధికారులచే పూర్తి స్థాయిలో పెన్షన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ పరిణామమన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు గౌడపేరు శ్యాంసన్, వర్ల జోసఫ్, కిషోర్, వర్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు ఉపాధిలో జాబ్ కార్డుకు నగదు వసూళ్ళు

**రాపూరు, అక్టోబరు1ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం వలసలను నిర్మూలించేందుకు ప్రవేశ పెట్టిన మహాత్మాగాంధి జాతియ గ్రామీణ ఉపాధి హామీపథకం రాపూరులో కోంత మంది సిబ్బంది చేతి వాటంతో పథకం లక్ష్యం నీరుగారి పోతుంది. రాపూరు మండలంలోజాబ్ కార్డు కావాలంటే రూ. 500 ఇవ్వనిదే జాబ్ కార్డు చేయ్యమని సిబ్బంది చెపుతున్నారని కూలీలు వాపోతున్నారు. ప్రస్తుతం గ్రామాలలో పనులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కనీసం ఉపాధి పనులకైనావెల్లి జీవనం సాగిద్దామని వారు జాబ్ కార్డు కోసం ఉపాధి కార్యలయానికి వెలితే అక్కడ పైసా లేనిదే పని కావడంలేదని వారు వాపోతున్నారు. నిరుపేదలు కూలీ పనుల కోసం జాబ్ కార్డుకు వెలితే ఒక్కో జాబ్ కార్డుకు 300 నుండి 500 వరకు డిమాండ్ చేస్తున్నారని వారు అంటున్నారు. ఇదేమిటని ఉపాధి ఫిల్డ్ అసిస్టెంట్‌లు, మేట్‌లనుఅడిగితే కార్యలయంలో సిబ్బంది జాబ్ కార్డుకు డబ్బులు ఇవ్వనిదే కార్డు చేయడం లేదని తాము ఎమి చేశేమని వారు అంటున్నట్లు కూలీలు అంటున్నారు. రాపూరు మండలంలో అధికారుల పర్యవేక్షణ కాని, అధికార పార్టీ నేతలపర్యవేక్షణ కాని లేకపోవడంతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరు కారి పోతుందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్‌గారు, జిల్లా డ్వామా అధికారులు రాపూరు ఉపాధి కార్యలయంపై దృష్టి సారించి నగదు లేకుండా జాబ్ కార్డ్ అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాపూరు ఇన్‌చార్జ్ యంపీడీఓ ఏడుకోండలను జాబ్ కార్డులకోరకు ఉపాధి సిబ్బంది నగదు డిమాండ్ విషయంపై వివరణ కోరగా జాబ్ కార్డుకు ఎవ్వరూ నగదు చెల్లించాల్సిన అవసరం లేదని ఎవరైనా జాబ్ కార్డుకు నగదు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకువస్తే వారికి జాబ్ కార్డు ఇప్పించడంతో పాటు నగదు డిమాండ్ చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చెకుముకి పోటీలలో ప్రతిభ కనబరిచిన లుంబిని విద్యార్థులు



**చేజర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్లలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాల విద్యార్ధులకు మండల స్ధాయి చెకుముకి టాలెంట్ టెస్టు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలలో లుంబిని పాఠశాల విద్యార్ధులు మొదటి స్ధానం కైవసం చేసుకున్నారు. అలాగే జిల్లా స్ధాయిలో ముగ్గరు విద్యార్ధులు ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్ధాయిలో ఎంపికైన విద్యార్ధులు పదోవతరగతి విద్యార్ధిని అనూషా, 9 వ తరగతి విద్యార్థి విష్ణుతేజ, ఎనిమిదోవ తరగతి విద్యార్థి జితేంద్ర, ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్ధాయిలో ఎంపికైన విద్యార్ధిని విద్యార్ధులను లుంబిని పాఠశాల కరస్పాండెంట్ బి. రమేష్ ఉపాధ్యాయులు విద్యార్ధులను అభినందించారు.

## సంగం హౌసింగ్ ఏఇగా గౌస్ మొహుద్దీన్



**సంగం అక్టోబర్ 1 ప్రభాతవార్త** సంగం మండలం హౌసింగ్ ఏఇగా గౌస్‌మొహుద్దీన్ బాద్యతలు స్వీకరించారు. సాధరణ బదలీలలో ఆయన సంగం మండలానికి వచ్చారు. ఏ.ఇ గౌస్‌మొహుద్దీన్‌గతంలో సంగం మండలం, బుచ్చి మండలం, ఇందు కూరుపేట మండలాలలో పనిచేసి వున్నారు. మాట్లాడుతు లబ్దిదారుల చేత అసంపూర్తి నిర్మాణాలు వెంటనే పూర్తి చేయిస్తానని, ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేస్తానని తెలిపారు.

## విరాళంగా 40వేల రూపాయలను అందజేసిన శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్



**ఆత్మకూరు, అక్టోబర్1ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల మృతిచెందిన నాలుగుకుటుంబాల వారికి శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట అధినేత, నిత్య అన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10వేల రూపాయల వంతున మొత్తం 40వేల రూపాయలను అందజేశారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతిచెందిన వారి కర్మకాండల ప్రక్రియకు నిత్య అన్నదాత శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థికసహాయం కార్యక్రమం నిర్వరామంగా కొనసాగుతోంది.

## ఎంపిడిఒను కలిసిన టిడిపి నాయకులు



**వింజమూరు, అక్టోబర్1ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాసులురెడ్డిని మంగళవారం వింజమూరు తెలుగుదేశం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, యువ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆలోచనలు మండల అభివృద్ధికి పెద్ద పీట వేయనున్నాయని, మండల స్థాయి అధికారులు సహకరించి వింజమూరు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షుడు కోదూరు నాగిరెడ్డి, నందిగుంట టిడిపి నాయకులు వెంకటరెడ్డి, చావా మహేంద్ర, ఎ.శ్రీనివాసులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



**వింజమూరు, అక్టోబర్1ప్రభాతవార్త:** అన్నం పరబ్రహ్మ స్వరూపం . మనికి ఏది లోపించినా తట్టుకోగలం కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేమని , దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అని , అన్నదానాన్ని మించి మరొక దానం లేదని అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఏది దానంగా ఇచ్చినా ,ఎంత ఇచ్చినా ఇంకా ఇంకా కావాలనిపిస్తుందని, అన్నదానం మాత్రం ఇకచాలు అనే తృప్తితో లేస్తారన్నారు. ఏదానమిచ్చినా దానం తీసుకున్న వారిని మనం సంతృప్తి పరచలేకపోవచ్చు కానీ అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చన్నారు. అందుకే వింజమూరు పట్టణంలో కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ఒక యజ్ఞంగా భావించి నిరంతరం పేదలకు ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నా మన్నారు. గడిచిన స ంత్సరం 5రోజుల నుండి ప్రజలకు రుచికరమైన భోజనం అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నా మన్నారు. ఇప్పటికే భరతమాత ముద్దుబిడ్డలు అమెరికాలో స్థిరపడిన వారు వారి జన్మదినం, కుమారులు, కుమార్తెల జన్మదినం సందర్భంగా తాను ఈ ప్రాంతంలో చేస్తున్న సేవలకు సహాయ సహకారాలు అందిస్తున్నా రన్నారు. అందులో భాగంగా వింజమూరు మండలం చాకలికొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు కెవిఆర్ నాయకత్వంలో నెలరోజులు అన్న క్యాంటీన్ నిర్వహణకు సరిపడా నిధులను అందించి వారి ధాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త , టిడిపి నాయకులు కూనల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు కాకర్ల సురేష్ సుఖవంతమైన జీవితాన్ని వదులుకొని దేశంపై మమకారంతో అమెరికా నుండి మూడేళ్ళక్రితం విచ్చేసి ఉదయగిరి నియోజకవర్గంలో అందించిన సేవలు నేటికీ ప్రజల హృదయాల్లో గుర్తిండి పోయాయన్నారు. అన్నక్యాంటీన్, ఎన్‌టిఆర్ ఆరోగ్య భరోసా, పెళ్ళికానుకలు, ఆపదలో ఉన్నవారికి ఆర్థికసహాయం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఆరు చేస్తున్న సేవా కార్యక్రమంలో తమవంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో చాకలికొండ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ముందుకు వచ్చి అక్టోబర్ 1నుండి నవంబర్ 1వరకు అన్న క్యాంటీన్ నిర్వహణకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయన సతీమణి ప్రవీణలు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, దంతులూరి వెంకటేశ్వరరావ్, గణపం సుదర్శన్‌రెడ్డి, కోదూరు నాగిరెడ్డి, జూపల్లి రాజారావ్, పాములపాటి మాల్యాద్రి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, చేబ్రోలు వసంతరావ్ , జనసేన మండల నాయకులు బండారు సత్యనారాయణ, కాకర్ల హుసేన్ నాయుడు, దిండు మహేష్, సర్పంచ్ సుబ్బలక్ష్మి, డాక్టర్ వెంకటేశ్వర్లు, నాదెండ్ల వంశీకృష్ణ, దిండు వీరనారాయణ, మాజీ సర్పంచ్ బోడిపూడి రత్నమ్మ, చెరుకూరు నాగేంద్రబాబు, రామకృష్ణ, మంచాల శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు పీఆర్ డీఈగా మోహన్‌రావు



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త** : కోవూరు పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా కావలి నుంచి బదిలీ అయి వచ్చిన మోహన్‌రావు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న గౌతమ్ నెల్లూరుకు బదిలీ కావడంతో కోవూరు డీఈగా మోహన్‌రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అభినందించారు.

## ఖాజానగర్ మసీదుకు చైర్‌పర్సన్ 25 వేలు వితరణ





**బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఖాజనగర్‌లో ఉన్న మసీదుకు బుచ్చి మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి సమక్షంలో మైనార్టీనాయ కురా లు షేక్ ,ఫర్వీనాకి అందజేశారు. ముందుగా ఎంపి, ఎమ్మెల్యే అమీన్ మసీద్‌కు చెందిన నూతనంగా నేర్మించిన అదనపు ఇంటి గదులను ప్రారంబోత్సవం చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు వి.పి ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా 10 లక్షల రూపాయాలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. బచ్చాభాయి ఎంతో ముందు చూపుతో మసీదుకు ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమాన్ని మా చేతులు మీదుగా ప్రారంబోత్సవం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఖాజానగర్‌లో కుంగిన గుడిపల్లి కాలువ కల్వర్టును ఎంపి, ఎమ్మెల్యే పరిశీలిం చారు. కల్వర్టుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని నాయకులు సూరా శ్రీనివాసు లురెడ్డికి ఆమె సూచించా రు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణా, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, సూరా శ్రీనివాసులురెడ్డి, ఏటూరు శివరా మకృష్ణారెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లారైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, వింజం రామానాయుడు, దొడ్ల కోదండరామిరెడ్డి, దశరద్ కుమార్, వల్లూరు శ్రీనివాసులు, వవ్వేరు నాయకులు , మైనార్టీనాయకులు షబ్బీ ర్, సర్దార్, అక్తర్, పఠాన్‌మహబూభాషా, అహ్మద్‌భాయి, షబ్బీర్, కౌన్సిలర్లు పఠాన్ నస్రీన్, రహమత్, గుబ్బా సురేష్, ఉసురుపాటి ప్రసాద్, సిఐ శ్రీనివా సులురెడ్డి, ఎస్ఐ సంతోష్‌రెడ్డి, పలువురు టిడిపినాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గోన్నారు.

## కన్నకూతురుపై తండ్రి అత్యాచారయత్నం



**అల్లూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిదిలోని నార్తుమోపూరులో కన్నకూ తురుపై తండ్రి అత్యాచారయత్నం చేసిన సంఘటన చోటుచేసుకుంది. అల్లూరు పోలీస్ స్టేషన్‌లో సిఐ పాపారావు, ఎస్ఐ కిషోర్‌బాబులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నార్తు మోపూరుకు చెందిన గోడ వెంకట రమణయ్య తన కన్నకూతురైన 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేశాడని తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిందితుడికి కఠిన శిక్షపడే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మైనర్ బాలికను వైద్యపరీక్షల నిమిత్తం అల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

## కైలాసభూమి అభివృద్ధి స్ఫూర్తిదాయకం



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** మానవుని చివరి మజిలి అయిన స్మశాన వాటికను అందరూ ఆకట్టుకునే రీతిలో అభివృద్ధి పరిచిన కైలాస భూమి అభివృద్ధి కమిటీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు తెలిపారు. కోవూరులో వెలసి ఉన్న శ్రీ కైలాస భూమిలో మంగళవారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ కైలాస భూమిని ఒక క్షేత్రంగా తీర్చిదిద్దడమే కాకుండా అందరినీ ఆకర్షించే విధంగా దీనిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన నిర్వాహకులను , దాతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. గతంలో ఈ స్మశాన వాటికకు పార్థివదేహం తీసుకురావాలంటే అనేక ఇబ్బందులు పడేవారని, అటువంటి వాటికి చెక్ పెట్టి ఈకైలాస భూమిని తీర్చిదిద్దడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా కోవూరుకు చెందిన బండి సుధాకర్‌రెడ్డి శైలజ దంపతులు 15 లక్షలతో నిర్మించిన పార్థివదేహ వసతి నిలయాన్ని.. అదేవిధంగా గోగుల రమణయ్య జ్ఞాపకార్థం వారి మనవడు కోచూరి ప్రదీప్ 15 లక్షలతో నిర్మించిన ముఖద్వార మండపాన్ని .. అదేవిధంగా కైలాస భూమిలో వెంకట వర ప్రసాద్, ఉమామహేశ్వరరావులు చొరవ తీసుకుని సత్య హరిశ్చంద్ర విగ్రహ నిర్మాణానికి కృషి చేసిన వారిని అభినందిస్తూ.. అదేవిధంగా 10 లక్షల వ్యయంతో దేవాంగ సంక్షేమ సంఘం నిర్మించిన మృత్యుంజయ స్ఫూపాన్ని కూడా వారు ప్రారంభించారు. వీటితో పాటు క్షవరశాల, వంట గదిని కూడా శంకుస్థాపన చేశారు. , కైలాస భూమి నిర్వాహక కమిటీ సభ్యులు జి. అశోక్‌కుమార్, డి. సురేష్‌రెడ్డి, జి. చక్రవర్తి, ఓ. హరి, ఎస్‌కే బాబు, మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ నిర్మలానంద బాబా, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ కోవూరు సర్పంచ్ వై. విజయ, ఎంపీపీ టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, బల రవి, ఎం. సుధాకర్, నాగేశ్వరరావు, , వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, శ్యామ్ సుందర్‌రెడ్డి, పొబ్బారెడ్డి మల్లికార్జున్‌రెడ జెట్టి మదన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, విజయసాయిరెడ్డి, జమీర్, మసూద్, వై. వెంకటరమణమ్మ, హరి,, వెంకటేశ్వం జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, మున్వర్‌బాషా, అలాఫ్, బీజేపీ నాయకులు రాఘవేంద్రరావు, సుబ్బారావు, చక్రవర్తి, ఉన్నారు.

## కోవూరు ఈవోపీఆర్డీగా శ్రీనివాసులు



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** కోవూరు మం డల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీగా నెల్లూ రు జిల్లా పరిషత్ నుంచి బదిలీ అయివ ఇచ్చిన సి. శ్రీనివాసులు మంగళవారం బా ధ్యతలు స్వీక రించారు. కోవూరు ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న నాగూర్‌వలి వరికుంటపాడుకు బదిలీ కావడంతో శ్రీనివాసులు కోవూరు ఈవోపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మం డలపరిషత్ కార్యాలయ అధికార సిబ్బంది అభినందించారు.

## 3వ తేది నుండి గ్రామసభలు

**చేజర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని 26 గ్రామ పంచాయితీలలో గ్రామసభలు గురువారం ఉదయం ఆయా గ్రామాల సచివాలయాలలో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపిడిఓ విజయలలిత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామసభలు అన్ని ఒకే రోజు గ్రామ పంచాయితీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామసభలలో నూతన ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలపైన అవగాహన, సంక్షేమ పథకాల అర్హులు జాబితా, అని అంశాలపై చర్చించునున్నారు. అలాగే గ్రామ సభలను ఆయా గ్రామాల ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేశంలోనే మొట్టమొదట పింఛన్లు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త** :దేశంలోనే మొట్టమొదటగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు ప్రవేశపెట్టిన ఘనత దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌దే అని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంటలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు 30 రూపాయలతో ప్రవేశపెట్టిన పింఛన్లు ఈ రోజు దేశమంతా అమలవుతున్నాయన్నారు. అదేవిధంగా 2014కు ముందు 200 ఉన్న పింఛన్‌ను చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత వెయ్యి రూపాయలకు, తదుపరి 2 వేలకు పెంచారన్నారు. ప్రస్తుతం 2024లో ముఖ్యమంత్రి అయిన తర్వాత 4 వేలకు పించన్‌ను పెంచిన ఘనత ఆయనదే అన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం మీద అత్యధిక పింఛన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌నే అన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ 3 వేల నుంచి 4 వేల వరకు పెంచడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని క్యాన్సర్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఒక ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి తమ సొంత నిధులతో పరీక్షలు నిర్వహించడం అబినందనీయమన్నారు. ఇటువంటి ఖరీదైన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్న వీపీఆర్ ఫౌండేషన్ అధినేతలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నేతలు రాము, విజయ్, మురళీకృష్ణారెడ్డి, నరసింహ, రోశయ్య, మురళీ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం నెల్లూరు పగరపాలక సంస్థ కార్యాలయం నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లా గారికి అర్జీని సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌవరాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, కిన్నెర కుమార్ లు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ సునీల్, దేశమూర్తి మాట్లాడారు నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుండా అభివృద్ధి అసాధ్యం అన్నారు. కార్మికులకు వచ్చే జీతం అధిక వడ్డీలు తండలు చెలినంచడానికి సరిపోతుంది. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు తక్షణమే ఇప్పించాలని కోరారు. జీతంలో నెలకు లక్షల రూపాయలు కట్ చేస్తున్న ఈఎస్ఐ ద్వారా వైద్య సదుపాయం అందడం లేదని వివరించారు. పనిచేసే వారి కన్నా పెత్తనం చేసే వారి సంఖ్య పెరిగిందని అందువల్ల పని భారంబాగా పెరిగిందని, పెరిగిన నగర జానాభా విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు కావడం లేదని అన్ని పథకాలు వెంటనే అమలు చేయాలని కోరారు. కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు కూడా కేటాయించాలి అని పేర్కొన్నారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థలో ప్రజలకు మౌలిక సదుపాయాలైన మంచినీటి సరఫరా పారిశుద్యం డ్రైనేజీ వీధిలైట్లు మొదలైన సౌకర్యాలు అందించడంలో కార్మికులు, ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈఎస్ఐ ద్వారా కనీసం ఒక్క పారాసెటమాల్ టాబ్లెట్ కూడా అందకపోవడం విచారకరమని అన్నారు. దీనికి నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్య ధోరణే కారణం అని అన్నారు. నిరంతరం దుమ్ము దూళి మురికిలో పనిచేసేటువంటి కార్మికులకు వివిధ రకాల జబ్బులు వస్తుంటాయని వేల రూపాయలు ప్రైవేట్ ఆస్పత్రులకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నెలకు లక్షల రూపాయలు కార్మికుల జీతంలో పట్టుకుంటున్నప్పటికీ కార్మికులకు సనైనటువంటి వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. పెరిగిన నగర జనాభా, విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచుకోవడంతో పని భారం పెరిగిందని అన్నారు. కార్మికుల పై వేధింపులు పెరిగాయని అన్నారు. ఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తించడం లేదని అన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న సమస్యలను సైతం పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. ఒకరు పని చేస్తుంటే ముగ్గరు నిలబడి పెత్తనం చేసేటటువంటి సంఖ్య పెరిగిందని రాజకీయ నాయకుల జోక్యంతో ఈ పరిస్థితి నెలకొందని అన్నారు, వార్డులలో పనిచేసే కార్మికుల పేరు, హాజరు వివరాలు ప్రతి నెల మస్టర్లు వద్ద సంబంధిత అధికారి సంతకంతో అతికించాలని అన్నారు. నగరపాలక సంస్థలో కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుండా అభివృద్ధి అసాధ్యమని అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ సమ్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, ఎం శ్రీనివాసులు, లోకేష్, కామాక్షమ్మ ,భాగ్యమ్మ, వజ్రమ్మ, మనోజ్, శివ, షఫీమారుతి, బాలు, మునిమోహన్‌బాబు పాల్గొన్నారు.

## ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు ఇవ్వండి -కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి పరిశుభ్రంగా ఉంచుకునేలా నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక రైల్వే ఫీడర్స్ రోడ్డు. రంగనాయకుల పేట, మూలపేట గణేష్ ఘాట్, హరనాథపురం తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహిస్తే ,బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేయడాన్ని ఆపగలమని వివరించారు. గణేష్ ఘాట్ వద్ద పశువులను కట్టివేయడం, పరిసరాలను అపరిశుభ్రం చేయడం పై ఫిర్యాదు అందుకున్న కమిషనర్ ఘాట్ ప్రాంగణాన్ని పరిశీలించారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానికులను హెచ్చరించి, పశువులను గోశాలకు తరలించాలని వెటర్నరీ వైద్యుని ఆదేశించారు. అనంతరం 49 వ డివిజన్‌లో వృద్ధులు, వితంతువులకు సామాజిక భరోసా పెన్షన్లను కమిషనర్ అందజేశారు. స్థానిక సమస్యలను మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు కమిషనర్ కు వివరించారు. హరనాథపురంలోని ఖాళీ ప్లాట్ పై అందుకున్న ఫిర్యాదును కమిషనర్ నేరుగా వెళ్లి పరిశీలించారు. ప్లాట్లను పరిశుభ్రంగా వాటిని గుర్తించి యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఖాళీ ప్లాట్లలో నగరపాలక సంస్థ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సచివాలయాలను సందర్శించి కార్యదర్శులతో మాట్లాడారు. స్థానిక సమస్యలపై త్వరితగతిన స్పందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.